నమస్తే తెలంగాణ

సంగారెడ్డి

I హైదరాబాద్, శుక్రవారం 3 మే 2024 SANGAREDDY



# వెంకట్రామిరెడ్డిని ఆదరించండి

- మోసపూరిత కాంగ్రెస్‌ను బొందపెట్టండి: బొల్లారం రోడ్‌షోలో హరీశ్‌రావు



బొల్లారం రోడ్‌షోలో మాట్లాడుతున్న హరీశ్‌రావు

బొల్లారం, మే 2: బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని ఆదరించి, ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌ను బొందపెట్టాలని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు పారిశ్రామికవాడ ప్రజలను విజ్ఞప్తి చేశారు. గురువారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా కొత్త బస్టాండ్ ప్రాంగణంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి రోడ్డు షోలో పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. 6 గ్యారెంటీల్లో ఒక్కటన్న అమలైందాఅని ప్రశ్నించారు. మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి పటాన్‌చెరు ప్రాంతానికి చెందిన వాడని, మంచి పరిపాలన దక్షత కలిగిన వ్యక్తి, పేద విద్యార్థుల కోసం రూ.100 కోట్లతో ట్రస్ట్ పెట్టి సేవలందిస్తున్నారని తెలిపారు. మే 13న కారుగుర్తుపై ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి, మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# 420 సర్కార్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి

- వెంకట్రామిరెడ్డికి ప్రజలు బ్రహ్మాండమైన మెజార్టీ అందించాలి
- మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు
- గుమ్మడిదలలో రోడ్ షో
- భారీగా తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు



గుమ్మడిదలలో హరీశ్‌రావు రోడ్‌షోకు హాజరైన అశేష జనం

గుమ్మడిదల, మే 2: ప్రజలను ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేసిన 420 సర్కార్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలని మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం గుమ్మడిదలలో నిర్వహించిన రోడ్ షోలో హరీశ్‌రావు, ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరయ్యారు. రోడ్‌షోకు జిన్నారం, గుమ్మడిదల మండలాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ సర్కారుకు లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీల్లో రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, తులం బంగారం, ఆడబిడ్డలకు ప్రతినెల రూ.2500, నిరుద్యోగ యువతకు ప్రతినెలా రూ.4 వేల నిరుద్యోగ భృతి, 24 గంటల కరంట్, కౌలు రైతులకు రైతుబంధు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దేవుళ్లపై ఒట్లు వేస్తున్నదని ధ్వజమెత్తారు. రుణమాఫీ పేరుతో మిగిలిన 5 గ్యారెంటీలను మర్చిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 15లోగా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే రాజీనామా చేయడమే కాకుండా పోటీలో ఉండనని కాంగ్రెస్ సర్కారుకు సవాలు విసిరారు. 5 నెలలు అయినా గ్యారెంటీలను అమలు చేయకుండా సీఎం రేవంత్ బీఆర్‌ఎస్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నాడని విమర్శించారు. మోసాలు చేసి, మాయమాటలు చెప్పే కాంగ్రెస్‌కు ఎన్నికల్లో ఒక్కఓటు పడకుండా అన్ని ఓట్లు కారుగుర్తుకు వేసి వెంకట్రామిరెడ్డికి విజయాన్నందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని ఓటర్లను వేడుకున్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. అందరికీ ఆసరాగా ఉండడానికి ట్రస్ట్ ఏర్పాటు చేసి సాయమందిస్తానని హామీనిచ్చారు.

కేసీఆర్ ప్రకటించిన వెంకట్రామిరెడ్డికి ప్రజలు బ్రహ్మాండమైన మెజార్టీ విజయానందించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రజలను కోరారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయని కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కులేదన్నారు. 420 హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ సర్కా

### వెంకట్రామిరెడ్డికి విజయాన్నందించాలి
**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

రుకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఎంపీపీ ప్రవీణాభాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, వెంకటేశం గౌడ్, జిన్నారం, గుమ్మడిదల మండలాల అధ్యక్షుడు రాజేశ్, హుస్సేన్, పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాధ్యంకాని హామీలతో మోసం చేసిన కాంగ్రెస్



మహిళలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

- మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

పాపన్నపేట, మే 2: సాధ్యంకాని హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి విమర్శించారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలో గురువారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇందులో ఏవీ అమలు చేయడం లేదని ఆరోపించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చేయకపోగా, ధాన్యం సరిగ్గా కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. మహిళలకు రూ.2500 ఇస్తామన్నారని, రూ.500కే గ్యాస్ సిలిండర్ అని చెప్పి ఏదీ అమలు చేయడం లేదని పద్మాదేవేందర్‌రెడ్డి ఆరోపించారు. మెదక్ లోక్‌సభ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా ప్రజలను ఆమె అభ్యర్థించారు. ఆమె వెంట మాజీ సర్పంచ్ గురుమూర్తిగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, ఏడుపాయల దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు సుంకర శివయ్య, సాయిరెడ్డి, ఉప్పరి వెంకటేశం, రంగంపేట శీను తదితరులు ఉన్నారు.

# హామీల అమలు పాయే.. ఉన్న పథకాలు ఊడగొట్టే

- ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్, బీజేపీలకు ఓటుతో బుద్ధి చెప్పాలి
- కేసీఆర్ బస్సుయాత్రతో రేవంత్ వెన్నులో వణుకు...
- బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- దౌల్తాబాద్ రోడ్‌షోలో హరీశ్‌రావు







దౌల్తాబాద్‌లో హరీశ్‌రావు రోడ్‌షోకు హాజరైన అశేష జనం

హత్నూర, మే 2: మాయమాటలు చెప్పి అధికారంలోకొచ్చి, హామీలు విస్మరించిన సీఎం రేవంత్‌రెడ్డికి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గురువారం మండలంలోని దౌల్తాబాద్‌లో మెదక్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా నిర్వహించిన రోడ్ షోలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకొస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పిన సీఎం రేవంత్ హామీలు అమలు చేయకుండా ఉన్న పథకాలను ఊడగొట్టి ప్రజలకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలకు మెరుగైన పాలన అందిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు అరిగోస పడుతున్నారని తెలిపారు. పంట వేయకముందే రైతుల ఖాతాల్లో రైతుబంధు డబ్బులు జమ చేస్తామని చెప్పి నేడు పంటచేతికొచ్చినా రైతుబంధు ఊసే ఎత్తడం లేదన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేక కళ్లాల వద్ద రైతులు పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. బీఆర్‌ఎస్ అధినేత బస్సుయాత్ర చేపడితే సీఎం రేవంత్ ఎన్నులో వణుకుపుట్టిందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ముస్లిం నాయకుడికి హోం మంత్రి ఇచ్చి గౌరవిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మంత్రి పదవి ఇవ్వకుండా ముస్లింలపై చిన్నచూపు చూపారని ఆరోపించారు. మతం పేరుతో ఒకరు, పథకాల పేరుతో ఒకరు ఓట్లడగటానికి వస్తున్నారని, వారికి ఓటు రూపంలోనే తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను సూచించారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సన్నిహితుడని గౌరవించి రెండుసార్లు ఎమ్మెల్యేగా మదన్‌రెడ్డిని గెలిపిస్తే కష్టకాలంలో పార్టీకి అండగా ఉండాల్సింది పోయి ప్రజలను మోసం చేయడం మదన్‌రెడ్డికే చెల్లుతుందన్నారు. వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ... ఉద్యోగం వదిలి ప్రజాసేవ చేయడానికి వస్తున్నానని, మీ మంచి మనస్సుతో ఆదరించి అండగా నిలవాలని కోరారు. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ మాయమాటలు చెప్పి ప్రజలను ఓట్లు అడగడానికి వస్తున్న కాంగ్రెస్, బీజేపీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉమ్మన్నగారి దేవేందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, చంద్రాగౌడ్, మన్సూర్‌అలీ, ఎంపీపీ నర్సింహులు, శివశంకర్ రావు, రమేశ్‌నాయక్, అర్జున్, కిశోర్, వీరేందర్, శ్రీకాంత్, నర్సింహారెడ్డి, రాంచంద్రారెడ్డి, రవికుమార్, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోదీకి కర్రు కాల్చి వాత పెట్టాలి

- సిద్దిపేట రోడ్‌షో సీఎం రేవంత్‌రెడ్డి



సీఎం సభ వద్ద విద్యుత్ అధికారులు



సిద్దిపేట రేవంత్ రోడ్ షోలో పలుచగా ఉన్న జనం

సిద్దిపేట, మే 02( నమస్తే తెలంగాణ ప్రతినిధి): తెలంగాణకు ఏమీ ఇవ్వకుండా అన్యాయం చేసిన ప్రధాని మోదీకి కర్రుకాల్చి వాత పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా గురువారం సిద్దిపేటలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. నూతన బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీలో మంత్రి కొండా సురేఖ,పార్టీ నాయకులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. నిధులు ఇవ్వకుండా, జాతీయ ప్రాజెక్టులు ఇవ్వకుండా అన్యాయం చేసిన బీజేపీకి ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. మెదక్‌లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మన ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందుతుందని హామీ ఇచ్చారు. సీఎం హోదాలో సిద్దిపేటకు తొలిసారి వచ్చిన రేవంత్‌రెడ్డి బీజేపీ, బీఆర్‌ఎస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. సీఎం రోడ్ షోతో సామాన్యులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. బాబూ జగ్జీవన్‌రావు విగ్రహం నుంచి పాత బస్టాండ్ వరకు ట్రాఫిక్ మళ్లించడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు. సీఎం రోడ్ షోకు ఆశించినంత జనం రాలేదు. పాత బస్టాండ్ వద్ద ఉన్న ప్రాంతం పూర్తిగా నిండలేదు. పాత బస్టాండ్ సర్కిల్ నాలుగు వైపులా రోడ్డు పూర్తిగా నిండితే సుమారుగా 10 వేల మంది పడతారు. కానీ, అంత జనం కాంగ్రెస్ సభకు రాలేదు.ఇక కాంగ్రెస్ పార్టీలో ఎవరి గ్రూపులు వారివే..ఎవరికి వారే అన్నట్లుగా వ్యవహరించారు. కరెంట్ సరఫరాకు అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ ఎస్ఈ నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు మొత్తం సభ దగ్గర ఉండి విధులు నిర్వర్తించారు. సభ సజావుగా ముగియడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు.

# స్ట్రాంగ్‌రూమ్‌ల్లో భద్రపర్చాలి

- మెదక్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్‌రాజ్



మెదక్‌లో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది

మెదక్, మే 2(నమస్తే తెలంగాణ): మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తయిన కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లను స్ట్రాంగ్‌రూమ్‌ల్లో భద్రపర్చాలని మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సాధారణ పరిశీలకుడు సమీర్ మాధవ్ కుర్కోటితో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సాధారణ పరిశీలకుడు సమీర్ మాధవ్ కుర్కోటి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు 25 శాతం, వీవీ ప్యాట్లు 40శాతం అదనంగా ఏర్పాటు చేస్తున్న ట్లు చెప్పారు. మొదటి దశ ర్యాండమైజేషన్‌లో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఆటోమేటిక్‌గా నియోజకవర్గం, పోలింగ్ బూత్ వారీగా ఏఏ యంత్రాలు కేటాయించాలో జనరేట్ చేసిన జాబితాను అందజేస్తున్నట్లు తెలిపారు. ఆ జాబితా ప్రకారం వాటిని పటిష్ట భద్రత మధ్య తరలించి ప్రజాప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరుస్తామని చెప్పారు. రెండోదశ సిబ్బంది ర్యాండమైజేషన్ జరుగుతుందని, మూడో దశ ర్యాం డమైజేషన్‌లో ఎన్నికల సామగ్రి పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు సిద్ధం చేస్తామని కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. అభ్యర్థులతో పాటు ఎన్నికల సిబ్బంది అందరూ విధిగా నిబంధనలు పాటించాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# మోసపూరిత కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు

- ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పోరాడే బీఆర్‌ఎస్‌ను ఆదరించాలి
- మెదక్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే...!
- నిస్వార్థ నాయకుడు మన అభ్యర్థి వెంకట్రామిరెడ్డి
- నిరుపేదల కోసం... పీవీఆర్ ట్రస్టు ఏర్పాటు
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి
- దుబ్బాక మండలంలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం



రాజక్కపేటలో బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని మహిళను అభ్యర్థిస్తూ...




దుబ్బాక మండలం రాజక్కపేటలో మెదక్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి తరఫున ప్రచారం చేస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, మే 2: మెదక్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండేనని, బీజేపీ, కాంగ్రెస్ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా బీఆర్‌ఎస్ గెలుపును ఆపలేరని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మెదక్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి తరుపున ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి దుబ్బాకలో ప్రచారం చేపట్టారు. రేకులకుంట మల్లికార్జున ఆలయంలో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు, కౌన్సిలర్‌లతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం రేకులకుంట, రాజక్కపేట గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి కటౌట్‌లతో బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు. ఇంటింటికెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలుకరిస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మవద్దన్నారు. 6 గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను నిలువునా మోసగించిందన్నారు. ప్రజల మధ్య మత విద్వేషాలతో చిచ్చుపెడుతున్న బీజేపీకి ఓటుతో గుణపాఠం చెప్పాలన్నారు. బీఆర్‌ఎస్‌ను ఓడించేందుకు ఆ రెండు పార్టీలు ఒక్కటయ్యాయని దుయ్యబట్టారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కేసీఆర్, బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. విద్యావంతుడైన వెంకట్రామిరెడ్డికి ఓటేస్తే మన దుబ్బాక మరింత అభివృద్ధి చెందుతుందని బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నిస్వార్థంతో ప్రజాసేవకు అంకితమైన వెంకట్రామిరెడ్డి గురించి గ్రామాల్లో ప్రజలకు వివరించాలన్నారు. పేదల సంక్షేమం కోసం వెంకట్రామిరెడ్డి రూ.100 కోట్లతో పీవీఆర్ ట్రస్టు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. పీవీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఫంక్షన్‌హాల్స్ నిర్మాణం చేపట్టి నిరుపేదలకు ఒక్క రూపాయికి ఫంక్షన్ హాల్ వినియోగం, నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యకు కావాల్సిన ఆర్థిక సాయం, పోటీ పరీక్షలకు ఉచితంగా కోచింగ్ అవకాశం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారని చెప్పారు. ప్రచారంలో దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితా భూంరెడ్డి, ఎంపీపీ పుష్పలతాకిషన్‌రెడ్డి, జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు మనోహర్‌రావు, రాజమౌళి, వెంకటనర్సింహారెడ్డి, రజినీకాంత్‌రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సోమక్కపేటలో మాట్లాడుతున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన రహీంగూడ తండా ప్రజలు

# హామీల అమలుపై కాంగ్రెస్ ఊసెత్తడం లేదు

- బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కు
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

చిలిపిచెడ్, మే 2: ప్రజలకు లేనిపోని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు వాటి అమలు విషయంలో ఊసెత్తడం లేదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి విమర్శించారు. కల్యాణలక్ష్మి పథకంలో రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పటికీ అందించడం లేదన్నారు. గురువారం మెదక్ బీఆర్‌ఎస్ ఎంపీ బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మద్దతుగా చిలిపిచెడ్ మండలంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిలిపిచెడ్ మండలంలోని రాందాస్ గూడలో సీతారామ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సోమక్కపేట, సామ్ల్యా తండా, రహీంగూడ, శీలాంపల్లి, ఫైజాబాద్, బండపోతుగల్, అజ్జమర్రి,గంగారం, జగ్గంపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఆసరా పింఛన్లను రూ.4 వేలకు పెంచలేదని, మహిళలకు ఇస్తామన్న రూ. 2500 ఇవ్వలేదని, రైతులకు పూర్తి స్థాయిలో రైతుబంధు సాయం అందలేదని ఆరోపించారు. కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రజలు గమనిస్తున్నారని,ఎంపీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

**ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక...**

రహీంగూడ తండాలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు బెస్త లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ చేరారు. కార్యక్రమంలో చిలిపిచెడ్ బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మన్సూర్,బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బెస్త లక్ష్మణ్, పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్ ధర్మారెడ్డి,రాంచంద్రారెడ్డి,బీఆర్‌ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు మీనాప్రసున్న, నాయకులు రాజిరెడ్డి, కిషన్‌రెడ్డి, దుర్గారెడ్డి, మాణిక్యరెడ్డి, వీరాస్వామి, యాదాగౌడ్, మధుసూదన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, యాదగిరి, భిక్షపతి, వెంకట్‌రెడ్డి, విఠల్, భీమయ్య, శంకరయ్య, అంబర్‌సింగ్, మనోహర నర్సింహరెడ్డి, షఫీమొద్దీన్, సయ్యద్ ఉస్సేన్, ఇస్తారి పాల్గొన్నారు.